
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




సంపుటి : 01 సంచిక:177 హైదరాబాద్ శుక్రవారం 08 - 03 - 2024 పేజీలు : 6 వెల : 4/-

## కేటీఆర్..... నీ సవాల్ కు నేను సిద్ధం !

- * మీ అయ్యను తీసుకురా.... కరీంనగర్ కు ఎవరేం చేశారో చర్చించేందుకు రడీ....
- * అభివృద్ధి, రామ మందిరంపై ఎన్నికల్లోకి వెళ్లేందుకు సిద్ధం
- * నేను ఓడిపోతే... రాజకీయ సన్యాసం తీసుకుంటా
- * నేను గెలిస్తే... బీఆర్ఎస్ పార్టీని మూసేస్తారా?
- * దమ్ముంటే నా సవాల్ కు స్పందించాలి





తెలంగాణ వీణ / హైదరాబాద్:

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎవరేం చేశారో చర్చించేందుకు సిద్ధమా? అంటూ మాజీమంత్రి కేటీఆర్ విసిరిన సవాల్ ను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ అభివృద్ధితోపాటు తాను చేసిన పోరాటాలు, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై కరీంనగర్ కమాన్ వేదికగా చర్చించేందుకు సిద్ధమన్నారు. తనతో చర్చించేందుకు కేసీఆర్ ను తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు ప్రతి సవాల్ విసిరారు. "కరీంనగర్ కు నేను చేసిన అభివృద్ధితోపాటు రాముడి అంశంపైనా ఎన్నికల్లోకి వెళుతున్నా... నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాం. ఓడిపోతే హిందుత్వం, బీజేపీ గురించి మాట్లాడను. మరి నేను గెలిస్తే... బీఆర్ఎస్ పార్టీని మూసేసి ఫాంహౌజ్ కే పరిమితమైతారా?" అంటూ సవాల్ సంధించారు.

>>2

## కేంద్రంతో భేషజాలకు వెళ్లం

- ★ఎన్నికలప్పుడే రాజకీయాలు.. తర్వాత అభివృద్ధే మా లక్ష్యం
- ★ప్రజా ప్రయోజనాల దృష్ట్యా కేంద్రంతో సత్సంబంధాలు
- ★అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా హైదరాబాద్ అభివృద్ధి
- ★కాంగ్రెస్ దూర దృష్టి నిర్ణయాల వల్లే భాగ్యనగరం అభివృద్ధి
- ★బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌లో గంజాయి,పబ్బులు, డ్రగ్స్
- ★రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సీఎం భూమి పూజ

తెలంగాణ వీణ / హైదరాబాద్:



ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బేషజాలకు వెళ్లమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగామన్న ముఖ్యమంత్రి రాజకీయాల కోసం కాదని స్పష్టం చేశారు. హైదరాబాద్ ను.. అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. అందుకోసం ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. గురువారం సికింద్రాబాద్ అల్వాల్ లో రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రేవంత్ భూమి పూజ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడిన సీఎం.. హైదరాబాద్ లో రెండో దశలో 75 కి.మీ మెట్రో విస్తరణ చేపట్టబోతున్నట్లు వివరించారు. ఉత్తర తెలంగాణ, మరీ ముఖ్యంగా మేడ్చల్ అభివృద్ధి చెందాలంటే రాజీవ్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తవ్వాలని సీఎం ఆకాంక్షించారు.

>>2

## స్పెషల్ డ్రైవ్ తో కొలిక్కి వస్తున్న ధరణి భూసమస్యలు

ఆరు రోజుల్లో 76వేల దరఖాస్తులకు పరిష్కారం

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ వీణ / హైదరాబాద్:



గత ప్రభుత్వం ఎంతో హడావిడిగా ఎలాంటి ఆధ్యనం చేయకుండా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల ఉత్పన్నమైన సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ఏదో ఒక కుటుంబం ధరణితో సమస్యలను ఎదుర్కొంటుందని, ఈ సమస్యలను పరిష్కరించడానికి తమ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు.ధరణికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన 2,46,536 లక్షల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి పరిష్కారానికి ఈ నెల 1వ తేది నుండి ఎమార్వో స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ఈ స్పెషల్ డ్రైవ్ లో 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ స్థాయిలో 76,382 ధరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

>>2

## రాజీవ్ రహదారిలో రయ్ మంటూ సాగేలా ప్రయాణం

- ★ దశాబ్దాల వెతలు తీర్చనున్న ఎలివేటెడ్ కారిడార్
- ★ కరీంనగర్, మంచిర్యాల సహా ఆరు జిల్లాలకు ప్రయోజనం
- ★ సికింద్రాబాద్‌లోనూ తీరనున్న వాహనదారుల కష్టాలు.
- ★ ఫలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు

తెలంగాణ వీణ / హైదరాబాద్:

ఉత్తర తెలంగాణలో ఆరు జిల్లాల ప్రజల దశాబ్దాల కల త్వరలోనే సాకారం కానుంది. రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ నుంచి ఆయా జిల్లాలకు రాకపోకలు సాగించేందుకు ఇన్నాళ్లు పడిన కష్టాలు తీరిపోనున్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాలో ఇరుకైన రహదారిలో వాహనదారులు పడుతున్న ఇబ్బందులు తీర్చేందుకు రూ.2,232 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ కారిడార్ నిర్మాణం పూర్తయితే ఆరు జిల్లాల ప్రజలకు ప్రయాణ సమయం తగ్గిపోవడంతో ఇంధన రూపంలో వ్యయం తగ్గిపోనుంది.




>>2

## హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని గవర్నర్‌కు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ విజ్ఞప్తి

తెలంగాణ వీణ / హైదరాబాద్:

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా తమ నామినేషన్‌పై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పును బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రవణ్ స్వాగతించారు.



"మన చట్టాలలో న్యాయం, సమానత్వంకు అద్దం పట్టిన ఈ తీర్పు భారత రాజ్యాంగ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి" అని హైకోర్టు తీర్పును వెలువరించిన అనంతరం పేర్కొన్నారు డా. దాసోజు. ఈ తీర్పును దృష్టిలో ఉంచుకుని, ప్రజా జీవితంలో అంకితభావంతో కూడిన పోరాటం, త్యాగాలు, గణనీయమైన వారి సేవలను గుర్తించాలని బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్‌కు విజ్ఞప్తి చేశారు. "సమాజానికి మేలు చేయాలనేది మా సంకల్పం. సమాజానికి తోడ్పాటు అందించాలనేది మా ప్రయత్నం' అని దాసోజు పేర్కొన్నారు.అంతేకాకుండా, తమ నేపథ్యాలు, జీవితకాల కృషి, సామాజిక సేవ, కళ, సాహిత్య రంగాలకు అందించిన సేవలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5)లో పేర్కొన్న అర్హత ప్రమాణాలకు సరిగ్గా సరిపోతాయని తెలియజేశారు. కాగ, డాక్టర్ శ్రవణ్ వెనుకబడిన తరగతులకు చెందినవారు. సత్యనారాయణ గిరిజన వర్గానికి చెందినవారు. "మేము సమాజంలోని అత్యంత వెనుకబడిన వర్గాల నుండి వచ్చాము. మా నేపథ్యాల నుండి వ్యక్తులు శాసనసభలో ప్రాతినిధ్యం వహించే అవకాశాలు చాలా అరుదు, ఈ సందర్భం మరింత ముఖ్యమైనది" అని వారు పేర్కొన్నారు."హైకోర్టు తీర్పుతో పాటు రాజ్యాంగ నిబంధనలకు లోబడి ఉన్న మా అర్హతలను దృష్టిలో ఉంచుకుని, జూలై, 2023లో మంత్రి మండలి చేసిన నామినేషను అమలు కోసం మా విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకోవాలని తెలంగాణ గవర్నర్‌ను మేము హృదయపూర్వకంగా అభ్యర్థిస్తున్నాము "అని వారు కోరారు.చట్టసభలకు గౌరవం తెచ్చే విధంగా తమ వంతు పాత్ర పోషిస్తామని, సమాజానికి, పేద వర్గాలకు, దేశానికి మరింత ఉత్సాహంతో సేవ చేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## " ఫలించిన డిప్యూటీ సీఎం కృషి "

- ★సింగరేణికి తాడిచర్ల బొగ్గు బ్లాక్ కేటాయింపు
- ★కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద జోషి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మధ్య కుదిరిన ఒప్పందం





తెలంగాణ వీణ / ఢిల్లీ :

సింగరేణిని బలోపేతం చేసేందుకు తాడిచెర్ల బ్లాక్ 2 బొగ్గు గని కేటాయించాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు గురువారం ఢిల్లీలో కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద జోషికి విజ్ఞప్తి చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని తాడిచెర్ల రెండవ బ్లాక్ 2 బొగ్గు గని కేటాయింపుకు పూర్తి అనుకూలత ఉందని డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. డిప్యూటీ సీఎం విజ్ఞప్తి మేరకు కేంద్రమంత్రి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపారు. త్వరలో సింగరేణి కాలరీస్ కు కేంద్రం నుంచి బొగ్గు గని కేటాయింపుకు సంబంధించిన ముందస్తు అనుమతి లేఖను ఇస్తామన్నారు. తాజా గని కేటాయింపుతో సింగరేణిలో ప్రతి ఏడాది ఐదు మిలియన్ టన్నుల ఉత్పత్తి పెరగనుంది. 30 ఏళ్ల పాటు కొత్త గనిలో తవ్వకాలు జరుపుకునేందుకు అవకాశం ఏర్పడింది. తాడిచర్ల బ్లాక్ 2 కొత్తగని ద్వారా 30 ఏళ్ల జీవితకాలంలో 182 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను వెలికి తీసేందుకు అవకాశం ఏర్పడింది. సింగరేణికి కేటాయించిన ఒరిస్సా రాష్ట్రంలోని నైనీ బ్లాక్ లోను సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అడ్డంకులు తొలగించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడాలని కేంద్ర మంత్రుని డిప్యూటీ సీఎం కోరగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ చర్చల్లో డిప్యూటీ సీఎం వెంట సింగరేణి కాలరీస్ చైర్మన్ బలరాం నాయక్, సిఎండి సయ్యద్ అలీ రిజ్వీ, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్. సింగరేణి డైరెక్టర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్.... నీ సవాల్ కు నేను సిద్ధం

మొదటి పేజీ తరువాయి ..

రాముడి పేరు చెప్పుకుని ఆనాడు ఎన్టీఆర్ వద్ద ఎమ్మెల్యే టిక్కెట్ సంపాదించిన మీ అయ్య అదే రాముడి పేరున్న ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచిన సంగతిని గుర్తుంచుకోవాలన్నారు. ఇకపై తన గురించి మాట్లాడేటప్పుడు నోరు హద్దులో పెట్టుకుని మాట్లాడాలని, అడ్డగోలుగా మాట్లాడితే కరీంనగర్ లో అడుగు కూడా పెట్టనీయబోమని వార్నింగ్ ఇచ్చారు. ప్రజాహిత యాత్రలో భాగంగా ఈరోజు సాయంత్రం చొప్పదండి పట్టణానికి విచ్చేసిన బండి సంజయ్ కు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూలు చల్లి, పటాకులు పేల్చి ఘన స్వాగతం పలికారు. మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి మంగళహారతి పట్టి స్వాగతం పలికారు. భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు, బీజేపీ కార్యకర్తలతో కలిసి పట్టణంలో పాదయాత్ర చేసిన బండి సంజయ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**ముఖ్యాంశాలు....**

★ చొప్పదండి గడ్డ అంటేనే ధైర్యం ,సాహసానికి పెట్టింది పేరు
★ పార్లమెంట్ ఎన్నికల్లో నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా? మీరు ఓడిపోతే నువ్వు మీ అయ్యా బీఆర్ఎస్ పార్టీ దుకాణం మూసుకొని రాజకీయ సన్యాసం తీసుకుంటారా? సవాల్ కి సిద్ధమా కేటీఆర్
★ అయ్యా పేరు చెప్పుకొని మంత్రి అయ్యావు కేటీఆర్
★ నీ బతుకు ఎందో చెప్పు,అమెరికాలో చిప్పలు కడిగిన నువ్వు నన్ను విమర్శిస్తావా కేటిఆర్
★ కేటిఆర్ అసలు పేరు అజయ్ రావు. ఎన్టీఆర్ టికెట్ ఇవ్వకుంటే పేరు మార్చి నందమూరి తారక రామారావు అని పేరు పెట్టిండు
★ పేరు పెట్టకుంటే మీ అయ్యకు టికెట్ వచ్చేదా కేటీఆర్?
★ బరా బర్ రాముడి పేరు చెప్పుకొని కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థిగా వస్తున్న
★ కేసిఆర్ కొడుకు కేటీఆర్ కి ఏం రోగం వచ్చింది అక్క....నన్ను తిట్టి పోయిండు
★ డేట్, టైం ఫిక్స్ చెయ్ కేటీఆర్ కరీంనగర్ అభివృధి పై చర్చకు సిద్దమా కేటిఆర్?
★ కండకావరం, అహంకారం తలకెక్కి కేటిఅర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నాడు.
★ ఎంపిగా ఏమి చేశానో అంటున్నావుగా .. అభివృద్ది కి సంబంధించి మీ అయ్య కేసిఆర్ కు బుక్ లేట్ పంపించిన కేటీఆర్.
★రాముడి నీ వ్యతిరేకించే బీఆర్ఎస్ ,కాంగ్రెస్ నేతలకు చెప్తున్న..
★ చనిపోతా అని తెలిసిన కూడా అయోధ్య కి పోయి కట్టడాన్ని కూల్చిన వ్యక్తిని నేను
★ రాముడి గుడి కట్టడం కోసం వందల మంది కార్యకర్తలు చనిపోయారు
★ దేవుడిని నమ్మని సన్నాసి కేటీఆర్. రాముడి గురించి మాట్లాడటానికి సిగ్గుండాలి.
★ వేములవాడ ,కొండగట్టు, ధర్మపురి పోయి ఆలయాల అభివృద్ధి చేస్తా అని కేసీఆర్ మోసం చేసిన విషయాన్ని మర్చిపోకు కేటీఆర్
★ అయోధ్యలో రాముడు జన్మించు కాబట్టే ప్రధాని మోదీ గుడి కట్టి ప్రాణ ప్రతిష్ట జరిపించారు.
★ రేషన్, వ్యాక్సిన్ ఎవరు ఇచ్చారు అంటే మోదీ అంటారు? మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు ఎందుకు అక్క
★ అన్ని పనుల కోసం మోదీ నిధులు ఇచ్చారు అంటారు.ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు. ఈ సారి అలా చేయకండి దయచేసి.
★ మీ కోసం రేయింబవళ్లు కొట్లాడింది మేము! జైలుకు వెళ్లిన. మీరు ఓటు మాత్రం కాంగ్రెస్ కి వేశారు.
★ నాపై 100 కేసులు ఉన్నాయి. జీవితాలను ఆగం చేసుకొని కొట్లాడితే మీరు మాత్రం ఓటు కాంగ్రెస్ కి వేశారు.
★ రేషన్ కార్డుల పేరు చెప్పి ఆరు గ్యారంటీలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుంది.
★ నరేంద్ర మోడీ గారు సబ్సిడీలతో కలిపి రైతులకు 15 వేల రూపాయలు ఇస్తున్నారు.
★ ఆరు గ్యారంటీలు అంటే కాంగ్రెస్ కి ఓటేశారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తాం అన్నారు. ఇప్పటివరకు హామీల మాత్రం అమలు కాలేదు. ఇక రెండు రోజులైతే ఎన్నికల కోడ్ వచ్చింది అంటూ హామీల అమలు ఇపుడు కాదు అంటూ కాంగ్రెస్ డ్రామా మొదలు పెడుతుంది.
★ నరేంద్ర మోడీ గారికి ఓటు వేయకుంటే రైతుల సబ్సిడీ ,రేషన్ ఆగిపోతుంది.
★ దయచేసి ఆలోచించండి అక్క మీ కోసం కొట్లాడిన మాకు ఓటేసి మోదీ గారికి ప్రధాని చేయండి.
★ కరీంనగర్ లో ముస్లిం అందరి కలిసి అసెంబ్లీ ఎన్నికలో ఓడగొట్టారు. మీరు అందరూ ఇప్పుడైనా మేల్కొని ఎంపిగా గెలిపించండి.
★ బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నా నన్ను ఎంపిగా గెలిపిస్తే నియోజక వర్గ అభివృద్ధి కోసం అత్యధికంగా కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తా
★ కాంగ్రెస్ పార్టీకి ప్రధాని అభ్యర్థి ఎవరో తెల్వదు.
★ చాయ్ అమ్ముకునే వ్యక్తి మోదీ గారు అలాంటి వ్యక్తికి ఓటు వేసి మరోసారి ప్రధాని చేయవల్సిన బాధ్యత మీపై ఉంది.

# కేంద్రంతో భేషజాలకు వెళ్లం

మొదటి పేజీ తరువాయి ..

రాజీవ్ రహదారి ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు ప్రయాణం సులభతరం అవుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలు, అవినీతి ఆరోపణలపై విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్న సీఎం.. హైదరాబాద్ మొత్తం గంజాయి,పబ్బులు,డ్రగ్స్ మయమైందని ఆరోపించారు.

**ఎన్నికలప్పుడే రాజకీయం..!**

ఎన్నికలు వచ్చినప్పుడే తాము రాజకీయాలు చేస్తామని, అవి పూర్తయ్యాక రాష్ట్ర అభివృద్దే తమ ధ్యేయమని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో సహకరించకపోతే కేంద్రంతో కొట్లాడుతామని స్పష్టం చేశారు. మా పోరాటం ఫలించిందంటోన్న కేటీఆర్.. ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్ లో పోస్టులు పెట్టుడా? అని సెటైర్లు వేశారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద ఆమరణ దీక్ష చేయాలని కేటీఆర్ కు సూచించారు. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలని సీఎం సెటైర్లు వేశారు. ఆయన దీక్షకు దిగితే కాంగ్రెస్ శ్రేణులే ఆయన్ను కంచె వేసి కాపాడుతారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బీజేపీతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రజల సమస్యలను పక్కన పెట్టిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణాత్మక వైఖరి ఉంటే ప్రజలకే నష్టం కలుగుతుందని నమ్మే పార్టీ కాంగ్రెస్ అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తనతో పాటు మంత్రులూ కారిడార్ నిర్మాణ విషయంపై ప్రధాని మోడీని,రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ ను కలిసి ప్రాజెక్టు అవసరాన్ని వివరించామన్నారు. అదే సమయంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు సీఎం తెలిపారు. చాంద్రాయణగుట్ట రక్షణ భూముల విషయంలో లీజ్ రెన్యువల్ చేయకుండా, గత ప్రభుత్వం కేంద్రంతో సఖ్యత పాటించలేదని మండిపడ్డారు.ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించామన్నారు.రక్షణ శాఖకు ఇవ్వవలసిన భూములను ఇచ్చామని, రాజకీయాలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.

# రాజీవ్ రహదారిలో రయ్ మంటూ సాగేలా ప్రయాణం

మొదటి పేజీ తరువాయి ..

ఉత్తర తెలంగాణలోని జిల్లాలకు బస్సులు బయలుదేరే జేబీఎస్ నుంచి ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ ఆర్) మధ్య వరకు కంటోన్మెంట్ ప్రాంతం ఉండడంతో ఆ ప్రాంతంలో రహదారుల విస్తరణకు ఏమాత్రం అవకాశం లేకుండా పోయింది. కంటోన్మెంట్ ప్రాంతంలోని భూములు రక్షణ శాఖ పరిధిలోనివి కావడం, వాటి బదలాయింపునకు ఆ శాఖ సుముఖంగా లేకపోవడంతో ఈ రహదారుల విస్తరణపై గత ప్రభుత్వాలు పెద్దగా దృష్టిసారించలేదు. తమ రాజకీయ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ప్రజల ప్రయోజనాలను విస్మరించిన గత ప్రభుత్వం గత దశాబ్దకాలంగా ఇంత కీలకమైన అంశాన్ని విస్మరించింది. 2019లో మల్కాజిగిరి నుంచి ఎంపీగా ఎన్నికైన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని పలుమార్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్‌లో రక్షణ శాఖ స్టాండింగ్ సభ్యునిగా ఉన్న రేవంత్ రెడ్డి ఆ కమిటీ సమావేశాల్లోనూ కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారుల విషయంలో ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను లేవనెత్తేవారు. ఇటీవల శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో ఈ అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది జనవరి అయిదో తేదీన స్వయంగా కలిసి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి రక్షణ శాఖ భూములు తమకు అప్పగించాలని, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అంగీకరిస్తూ మార్చి ఒకటో తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపింది. వెంటనే రంగంలోకి దిగిన రాష్ట్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి నడుంబిగించింది.

★ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ఇలా.

రాజీవ్ రహదారిపై కారిడార్ సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి మొదలై వెస్ట్ మారేడ్‌పల్లి, కార్ఖానా, తిరుమలగిరి, బొల్లారం, అల్వాల్, హకీంపేట్,తూంకుంట మీదుగా శామీర్‌పేట్ సమీపంలోని ఓఆర్ ఆర్ జంక్షన్ వద్ద ముగుస్తుంది. ఈ మొత్తం కారిడార్ పొడవు 18.10 కిలోమీటర్లు. ఇందులో ఎలివేటెడ్ కారిడార్ 11.12 కిలోమీటర్లు ఉంటుంది. అండర్ గ్రౌండ్ టన్నెల్ 0.3 కి.మీ ఉంటుంది. మొత్తం 287 పియర్స్ (స్తంభాలు) ఉంటాయి. మొత్తం ఆరు వరుసల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. ఎలివేటెడ్ కారిడార్‌పైకి రాకపోకలు సాగించేందుకు వీలుగా తిరుమలగిరి జంక్షన్ సమీపంలో (0.295 కి.మీ. వద్ద), (0.605 కిలోమీటర్ వద్ద), అల్వాల్ వద్ద (0.310 కిలోమీటర్ వద్ద) మొత్తంగా మూడు చోట్ల ఇరువైపులా ర్యాంపులు నిర్మిస్తారు.

★ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో ప్రయోజనాలు.

ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న ప్రాంతంలో రోజుకు సగటున 58,468 వాహనాలు (ప్యాసింజర్ కార్ యూనిట్ ఫర్ డే -పీసీయూ) పయనిస్తున్నాయి. ఇందులో కార్ఖానా సమీపంలో పీసీయూ 81,110 వద్ద ఉండగా, ఓఆర్ ఆర్ జంక్షన్ సమీపంలో 35,825గా ఉంది. అసలైన ఇరుకైన రహదారి కావడం, ఇంత పెద్ద మొత్తంలో వాహన రాకపోకలతో ఈ మార్గంలో ప్రయాణం అంటేనే వాహనదారులు, ప్రయాణికులు హడలిపోతున్నారు. సమయం హరించుకుపోతోంది. ఇంధన రూపంలో వ్యయం పెరుగుతోంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సమయం కలిసిరావడంతో పాటు ఇంధనంపై అయ్యే వ్యయం తగ్గిపోతుంది. ట్రాఫిక్ సిగ్నల్స్ బాధలు తొలగిపోతాయి.

★ ముఖ్యాంశాలు.
★ మొత్తం కారిడార్ పొడవు: 18.10 కి.మీ.
★ ఎలివేటెడ్ కారిడార్ పొడవు: 11.12 కి.మీ.
★ అండర్‌గ్రౌండ్ టన్నెల్: 0.3 కి.మీ.
★ పియర్స్: 287
★ అవసరమైన భూమి: 197.20 ఎకరాలు
★ రక్షణ శాఖ భూమి: 113.48 ఎకరాలు
★ ప్రైవేట్ ల్యాండ్: 83.72 ఎకరాలు
★ ప్రాజెక్టు వ్యయం: రూ.2,232 కోట్లు
★ ప్రాజెక్టుతో ప్రయోజనాలు:
★ రాజీవ్ రహదారి మార్గంలో సికింద్రాబాద్‌తో పాటు కరీంనగర్ వైపు జిల్లాల ప్రజలకు ట్రాఫిక్ కష్టాలు చెల్లు
★ కరీంనగర్ వైపు మెరుగైన ప్రయాణ సదుపాయం
★ ఇంధనం మిగులుతో వాహనదారులకు తగ్గనున్న వ్యయం
★ నగరం నుంచి ట్రాఫిక్ ఆటంకాలు లేకుండా ఓఆర్ ఆర్ వరకు చేరుకునే అవకాశం
★ రాజీవ్ రహదారిలోని జిల్లాలు: మేడ్చల్ -మల్కాజిగిరి-సిద్దిపేట-కరీంనగర్-పెద్దపల్లి-మంచిర్యాల.

మంచిర్యాల తర్వాత కొమురం భీం జిల్లా ప్రజలు ఈ రహదారితో లబ్ధిపొందనున్నారు.

# స్పెషల్ డ్రైవ్ తో కొలిక్కి వస్తున్న ధరణి భూసమస్యలు

మొదటి పేజీ తరువాయి ..

రోజుకు 15వేలకు పైగా ధరఖాస్తులను పరిష్కరిస్తున్నామని తెలిపారు.ప్రధానంగా పెండింగ్ మ్యూటేషన్ కు సంబంధించి 15,070 దరఖాస్తులకు 5,471 పరిష్కరించడం జరిగింది. గ్రీవెన్స్ ఆఫ్ ల్యాండ్ మ్యాటర్ 40,605 దరఖాస్తులకు గాను 17,372; పాస్ బుక్ డేటా కలెక్షన్ కు సంబంధించి 1,01,132 దరఖాస్తులకు గాను 27,047 పరిష్కరించడం జరిగింది. కోర్టు కేసులకు సంబంధించి 27,672 దరఖాస్తులకు గాను 9,883 పరిష్కరించడం జరిగింది.

**రెవెన్యూ సిబ్బంది కి అభినందనలు**

ఇప్పటివరకు జరిగిన ప్రక్రియలో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేసి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా పెండింగ్ లో ఉన్న భూసమస్యలను అధికారుల సిబ్బంది పరిష్కరించడంపట్ల మంత్రి వారికి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని మంత్రి అభిలాషించారు.

# మహాలక్ష్మి ని వినియోగించుకున్న 24 .05 కోట్ల మహిళలు

**తెలంగాణ వీణ / హైదరాబాద్ :**




రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటివరకు 24 .05 కోట్ల మంది మహిళలు జీరో టికెట్ పై ప్రయాణించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (TSRTC) యొక్క పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, నాన్-లగ్జరీ బస్సుల్లో రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు మహాలక్ష్మి జీరో టికెట్ పథకం అనుమతిస్తున్న విషయం విదితమే. ప్రభుత్వ ఉద్యోగులతో సహా శ్రామిక, గ్రామీణ మహిళలకు ఈ పథకం వరంగా మారింది, ఎందుకంటే, ప్రయాణానికి వెళ్లడానికి ఖర్చు చేసిన డబ్బును ఇప్పుడు ఆదాచేస్తూ తమ కుటుంబ అవసరాలకు వెచ్చిస్తున్నారు.ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి డిసెంబర్ 9, 2023న ప్రారంభించారు. జనవరి నెలలో మహిళా ప్రయాణికుల సంఖ్య రోజుకు 28.10 లక్షలకు పెరిగింది. కాగా ఫిబ్రవరి నెలలో రోజువారీ 30.56 లక్షలకు పెరిగింది.ఈ మార్చి నెలలో మహిళా ప్రయాణీకుల ఉచిత ప్రయాణం యొక్క రోజు వారీ గణాంకాలు ఈ విధంగా ఉన్నాయి. మార్చి 1వ తేదీన 32.08 లక్షలు, మార్చి 2న – 31.81 లక్షలు, మార్చి 3న 26.24 లక్షలు, మార్చి 4న 33.18 లక్షలు, మార్చి 5న 32.04 లక్షలు, మార్చి 6న 32.95 లక్షల మంది మహిళలు TSRTC బస్సుల్లో జీరో టికెట్ విధానంలో ప్రయాణించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 2404.65 లక్షల మంది మహిళలు ప్రయాణించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళల ప్రయాణీకుల ఉచిత ప్రయాణంపై సూచికలను పరిశీలిస్తే, మహిళల ప్రయాణాల పెరుగుదల గణనీయంగా పెరిగింది. డిసెంబర్ 2023 నెలలో రోజుకు సగటున 26.99 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని పొందారు.

# అల్లుడి భవనాల కూల్చివేత... రేవంత్ రెడ్డి సలహాదారును కలిసిన మల్లారెడ్డి

**తెలంగాణ వీణ / హైదరాబాద్ :**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి గురువారం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిశారు. తన అల్లుడు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి సీఎం సలహాదారు వదకు వెళ్లారు. దుండిగల్‌లోని దామరచెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లోని మర్రి రాజశేఖర రెడ్డి కాలేజీకి చెందిన రెండు శాశ్వత భవనాలను, ఆరు తాత్కాలిక షెడ్లను అధికారులు కూల్చివేసిన విషయం తెలిసిందే. 8.24 ఎకరాల చెరువును ఆక్రమించి పార్కింగ్ కోసం రోడ్లు, భవనాలు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. ఈ మేరకు వారం క్రితం యాజమాన్యానికి నోటీసులు ఇచ్చారు. తాజాగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూల్చివేతలు చేపట్టారు. ఈ క్రమంలో మల్లారెడ్డి... సీఎం సలహాదారును కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.







## కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువత పట్ల సానుకూలత కనబర్చాలి

తెలంగాణ వీణ / కాప్రా :




నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని 2023 గ్రూప్ 2,3 పరీక్షలు రాసే కొత్త అభ్యర్థులకు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో టీఎస్ పీఎస్సీ చైర్మన్ పి. మహేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని గ్రూప్ 2,3 పరీక్షలు రాసే కొత్త అభ్యర్థులకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. 2023 విద్య సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా 10లక్షల మంది ఉన్నారని. ఈ విద్యార్థులంతా పోటీ పరీక్షలకు హాజరుకావాలనే ఆకాంక్షతో తదుపరి గ్రూప్ II, III కోచింగ్ తీసుకుంటున్నారన్నారు.కానీ, గత ప్రభుత్వం గ్రూప్ 2 కు దరఖాస్తు గడువును 16/2/2023న, గ్రూప్ 3 కు దరఖాస్తు గడువును 23/2/2023 తేదీన అవకాశం ఇచ్చిందన్నారు. వాస్తవానికి గత ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసినదని, పోటీ పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా లక్షలాదిమంది యువత భవిష్యత్ అంధకారంలోకి నెట్టివేయబడిందని వారు గుర్తు చేశారు. టీఎస్ పీఎస్సీ లో జరిగిన పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ ల కారణంగా నిరుద్యోగులలో అసహనం వ్యక్తం అయిందని, దీని కారణంగానే లక్షలాది మంది నిరుద్యోగులు గత ప్రభుత్వాన్ని జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించి ఇంటికి సాగనంపారని వారు ధ్వజమెత్తారు. మరల ఎన్నో ఆకాంక్షలతో తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ తో నైనా తమ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుంటున్న యువత ఎదుర్కొంటున్న సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవాలని వారు డిమాండ్ చేశారు. క్రితం గ్రూప్ 2,3 పరీక్షల కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో పాటు,2023 విద్యా సంవత్సరం పూర్తి చేసి పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు గ్రూప్ II, III దరఖాస్తు చేసుకోవడానికి వారం రోజుల గడువు ఇవ్వాలని నిరుద్యోగుల పక్షాన ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర సమితి ప్రభుత్వం ను డిమాండ్ చేస్తున్నదన్నారు. ఇప్పటికే టీఎస్ పీఎస్సీ బోర్డ్ ను ప్రక్షాళన చేసిన నేపథ్యంలో నిరుద్యోగుల పట్ల బోర్డ్ సానుకూలంగా వ్యవహరించాలని,పారదర్శకంగా,జవాబుదారీతనం గా,ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, నేతలు కళ్యాణ్ పాల్గొన్నారు.

## మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది

తెలంగాణ వీణ / కూకట్ పల్లి :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, యువ శక్తి మహిళా మండలి ఆధ్వర్యంలో, మల్లారెడ్డి హాస్పిటల్ వారి సహకారంతో ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని, పిజెఆర్ నగర్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యాంగా ఉంటుంది అని అన్నారు. కుటుంబ బాధ్యతల్లో నిరంతరం మమేకమై ఉండే మహిళల కోసం ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన యువ శక్తి మహిళా మండలి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్. భాస్కర్, యాదగిరి, మహేష్, శ్రీను, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, యువ శక్తి మహిళ మండలి అధ్యక్షురాలు గణిత, బృంద సభ్యులు మాధురి, సరిత, వాసంతి, రాధిక, సలహాదారులు ఫణి కుమార్, మల్లారెడ్డి ఆసుపత్రి బృందం మహ్మమూద్ మరియు వైద్యులు పాల్గొన్నారు.




## మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తాం

తెలంగాణ వీణ / కూకట్ పల్లి :

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ మరియు మొగులమ్మ కాలనీలో పర్యటించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ,మౌళికవసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ మరియు మొగులమ్మ కాలనీలో బస్తీలో ఉన్న సమస్యలను స్థానికులు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది.అనంతరం ఆయా కాలనీలలో పర్యటించి స్థానికంగా ఉన్న సమస్యలను పరిశీలించారు, అనంతరం సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు,శశిధర్,రవి,రెహమాన్,లింగం,రఫీ,శివ,రాజా,బాలు మహిళా నాయకురాలు అరుణ తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి ని కలిసిన కాంగ్రెస్ నేత గరిక సుధాకర్

తెలంగాణ వీణ / ఉప్పల్ :

తెలంగాణ రెవెన్యూ, హౌసింగ్, ఐ & పి ర్. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇచ్చిన 6 గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీని అధికారం తీసుకురావడంలో బాధ్యతలు తీసుకుని ప్రభుత్వం ఏర్పాటు అయ్యేలా కృషిచేసిన ఒంగోలు శ్రీనివాస్ రెడ్డికి రామంతపూర్ కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్ శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.



## హైదరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవి లతను కలిసిన పాతబస్తీ నాయకులు



తెలంగాణ వీణ / హైదరాబాద్ సిటీబ్యూరో:

హైదరాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థి మాధవి లతను మర్యాదా పూర్వకంగా పలువురు పాతబస్తీ నాయకులు కలిశారు. ఆమెను బిజెపి నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లో మజ్లిస్ పార్టీని ఓడించడమే తన ముందు ఉన్న ఏకైక లక్ష్యమని మాధవిలత అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సిటీ ప్రెసిడెంట్ సంరెడ్డి సురేందర్ రెడ్డి,నాయకులు సత్యనారాయణ,ధీరజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ లో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపొందానికి తమ వంతు కృషి చేస్తానన్నారు పాతబస్తీ నాయకులు తెలిపారు.

## ఫిన్లాండ్ లాంటి దేశాల్లో చట్టసభల్లో అత్యధిక శాతం మహిళలే

తెలంగాణ వీణ / హైదరాబాద్ సిటీబ్యూరో:

ఏ చరిత్ర తీసుకున్నా.. స్త్రీలకు ప్రత్యేక స్థానం ఉందని జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి అన్నారు. జలమండలి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (జే డబ్లుడబ్లుఏ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బోర్డు ఎండీ మాట్లాడుతూ.. ఆడ, మగ అనే తేడా ఆలోచనల్లో కూడా ఉండకూడదన్నారు. మహిళల కోసం అనేక చట్టాలున్నాయని.. కానీ వాటిని అమలు చేయడంలో విఫలమవుతున్నారన్నారు. ఫిన్లాండ్ లాంటి దేశాల్లో చట్టసభల్లో అత్యధిక శాతం మహిళలే ఉన్నారని తెలిపారు. మనదేశంలోనూ అనేక విభాగాల్లో స్త్రీలదే పై చేయిగా ఉందని పేర్కొన్నారు. ఒలింపిక్స్ లో అత్యధిక మెడల్స్ సాధించిన ఘనత మహిళల సొంతమన్నారు. కల్పనా చావ్లా లాంటి వనితలు ఆస్ట్రోనాట్ రంగంలో రాణించిన విషయం గుర్తు చేశారు. ఈ కాలపు మహిళలు కూడా.. వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన రాఖీ కంకారియా మాట్లాడుతూ.. మహిళలు శక్తి స్వరూపులు అన్నారు. వారు లేకుంటే సృష్టి లేదన్నారు. వ్యక్తిగత, ఉద్యోగ ప్రయాణంలో వచ్చే అడ్డంకులన్నీ తొలగించుకుంటూ.. సొంత బలంతో విజయ పథంలో దూసుకెళ్లాలన్నారు. అనంతరం.. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలిచిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, జలమండలి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏజే సుగంధిని, జనరల్ సెక్రటరీ బిల్కిస్ భాను, యాక్ట్రెస్ అర్చనా వెంకటరెడ్డి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.నారాయణ, ఇతర మహిళ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలం కబ్జా నుండి కాపాడాలని తహశీల్దార్ కు వినతి



తెలంగాణవీణ / కాప్రా :

కాప్రా డివిజన్‌లో సర్వే నంబర్ 510 ప్రభుత్వ స్థలన్నీ కబ్జాకి గురికాకుండా కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు తహశీల్దార్ ని కలిసి గురువారం వినతిపత్రాన్ని అందజేశారు .మేడ్చల్ జిల్లా యస్సీ విభాగం అ9ద్యక్షులు పత్తి కుమార్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అద్యక్షులు నాగ శేషు , సినీయర్ నాయకులు తోటకూర శ్రీకాంత్ , కొబ్బనూరి నాగరాజు , సతీష్ యాదవ్, శ్రీదర్ రెడ్డి , కందుకూరి రాజు, కిరణ్ ,సింగం, శ్రవణ్ అభినయ్ శివ లు అక్రమంగా ప్రభుత్వ స్థలనికి పెన్సింగ్ వేసి వాకింగ్ ట్రాక్ ఏర్పటుకు ప్రయత్నం చేస్తున్నా రని అట్టి స్థలాన్ని కాపాడాలని తహశీల్దార్ ను కోరారు .

## సోలార్ పవర్ ప్రాజెక్టును ప్రారంభించిన బండారి లక్ష్మారెడ్డి

తెలంగాణ వీణ / ఉప్పల్ :

గురువారం అనుపురం కమ్యూనిటీ హాల్లో 36 కె డబ్ల్యూ పి సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఓపెనింగ్ కార్యక్రమం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి కలసి ప్రారంభించారు ఈ కార్యక్రమలో మాజీ కార్పోరేటర్ కొత్త రామారావు అణుపురం అధ్యక్షుడు డాక్టర్ వాసుదేవ్, సెక్రటరీ రామ కృష్ణారావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ విజయేందర్ రెడ్డి , ట్రెజరర్ ఆనంద్ నాయుడు , రామ్మోహన్ రాయ్ బలరామ్మూర్తి ( ఎన్ ఎఫ్ సి మాజీ ఛీఫ్ ఎక్జ్క్యూటివ్) జివి నారాయణ, శేషాద్రి ,మన్మోహన్ ,భాగిరధి విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, ఆశీష్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ కమిటీ సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ కాసం మహిపాల్ రెడ్డి నాయకులు బైరీ రామచంద్ర గౌడ్ కుమార స్వామి రహీమ్ తదితరులు పాల్గొన్నారు




## ఎలివేటెడ్ కారిడార్ శంకుస్థాపనలో ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి



తెలంగాణ వీణ / ఉప్పల్ :

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రోడ్ల అభివృద్ధిలో భాగంగా గురువారం ప్యారడైజ్ సెంటర్ నుండి శామీర్పేట్ వరకు రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ శంకుస్థాపన కార్యక్రమం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,

# మహిళలు సంబంధించిన చట్టాలను మహిళలు అవగాహన పెంచుకోవాలి

తెలంగాణవీణ / ఏలూరు రూరల్ :




కుటుంబ సక్రమ నిర్వహణ తో పాటు ఉద్యోగం, జీవితంలో పనిచేసే వారి ఆలోచన విధానం పురుషులతో పోలిస్తే ;మహిళలు ముందుంటారని శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఏ మేరీ గ్రేస్ కుమారి తెలిపారు. గురువారం ఏలూరు కోర్టు ఆవరణలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థ భవనంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి మరియు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి .పురుషోత్తమ కుమార్ ఆధ్వర్యంలో న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి కే రత్నప్రసాద్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు జరిగింది. ఈ సదస్సులో శాశ్వత లోక్ అదాలత్ చైర్ పర్సన్ ఏ మేరీ గ్రేస్ కుమారి పాల్గొని మాట్లాడుతూ మహిళలు కుటుంబ సంరక్షణ నిర్వహణతో పాటు ఉద్యోగం, జీవితంలో పనిచేసే తీరు ఆలోచన విధానంలో పురుషులతో పోలిస్తే మహిళలు ముందు ఉంటారని తెలిపారు. సామాజిక ఆర్థిక సవాళ్లు అన్నింటిని ఎదుర్కొంటూ నేటి మహిళ లు అన్ని రంగాల్లో ముందున్నారని తెలిపారు. వివిధ రంగాల్లో కీలక స్థానాల్లో ఉన్న మహిళల స్ఫూర్తిని ప్రతి మహిళ తెలుసుకొని అభివృద్ధిలోకి రావడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు. ముఖ్యంగా కుటుంబంలో పిల్లలు సంరక్షణతో పాటు ఆర్థిక సాధికారత సంపాదించడానికి కష్టపడుతున్న మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణమే కాకుండా వారి ఆరోగ్యం కూడా సంరక్షించుకోవాలని తెలిపారు. మహిళా లకు సంబంధించిన చట్టాలపై మహిళలందరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కుటుంబంలో సమస్యలు ఉంటే లీగల్ సర్వీసెస్ సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. మహిళ వివక్షత లేకుండా పురుషులతో సమానంగా ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సదస్సులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కే.కే. బుల్లికృష్ణ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కే రత్న ప్రసాద్, జిల్లా వినియోగదారుల సభ్యురాలు నాగలక్ష్మి, నేటి సమాజంలో మహిళల పాత్ర, వారి ఆర్థిక స్థితిగతులు, మహిళా సాధికారత, మహిళా విద్య, తదితర అంశాలపై సదస్సులో వివరించడం జరిగింది .అనంతరం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ డెడ్ కే.కే బుల్లి కృష్ణ, జిల్లా న్యాయ సేవధికార సంస్థ కార్యదర్శి కే .రత్న ప్రసాద్, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి .దుర్గాప్రసాద్ లు శాశ్వత లోక్ అదాలతో చైర్ పర్సన్ ఏ మేరీ గ్రేస్ కుమారిని, జిల్లా వినియోగదారుల సభ్యురాలు నాగలక్ష్మిని, ఛానల్ అడ్వకేట్ ఆకుల గంగాభావానిని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా సన్మానించారు.ఈ సదస్సులో ప్యానల్ న్యాయవాదులు, పి.వి.ఎల్.ఎస్ .సిబ్బంది మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 14న రైతుల చలో ఢిల్లీ - జిల్లా వ్యాప్తంగా నిరసనలు జయప్రదం చేయండి..

తెలంగాణవీణ / ఏలూరు రూరల్ :

ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి వ్రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) జిల్లా సమావేశంలో వివిధ రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

బుధవారం ఏలూరు పవర్ పేట అన్నే భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం) జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (అన్నే భవనం) జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (స్ఫూర్తి భవనం) జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు,బి.కే.ఎం.యు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, సిఐటియు నగర అధ్యక్షులు బి. జగన్నాథరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం (స్ఫూర్తి భవనం) దొంతా కృష్ణ, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం (అన్నే భవనం) జిల్లా కన్వీనర్ కె.అప్పారావు మాట్లాడారు.

కేంద్ర మోడీ ప్రభుత్వ రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 14న రైతుల చలో ఢిల్లీ– అదే రోజు జిల్లా,మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలకు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చిందని చెప్పారు. 14వ తేదీన ఏలూరు జిల్లా కలెక్టరేట్ ముందు అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ నిరసన కార్యక్రమాలలో రైతులు,కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు,కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ, జిల్లాలో నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 9 నుండి 12వ తేదీ వరకు గ్రామాలలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. రైతులకు మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఢిల్లీ బయలుదేరిన రైతాంగాన్ని హర్యానా సరిహద్దుల్లోనే అడ్డగించి నిర్బంధ, నిరంకుశ చర్యలతో రైతు ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రయత్నాలు చేయడం దారుణమన్నారు. కందకాలు తవ్వడం, మేకులు నాటడం, భారీ కేడ్లు, ముళ్ళకంచెలు ఏర్పరచడం, వాటర్ క్యానన్లు,రబ్బర్ బుల్లెట్లు ప్రయోగించడం, డ్రోన్ల ద్వారా విషవాయువులను చిమ్మించి రైతులను ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు. ఈ చర్యల వల్ల అనేక మంది రైతులు కళ్ళ చూపు కోల్పోవడం, చెవులు వినపడకపోవడంతో పాటు కాల్పులలో శుభ కరణ్ సింగ్ యువ రైతు మృతి చెందారని, మరో ముగ్గురు రైతులు గుండె ఆగి చనిపోయారని, ఈ దాడిలో వందలాది ట్రాక్టర్లు ధ్వంసం అయ్యాయని చెప్పారు. రైతుల డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం నాలుగు సార్లు చర్చలు సాగించినా ఏ మాత్రం పురోగతి లేదన్నారు. పైగా రైతులు కోరుతున్న మద్దతు ధర చట్టం చేస్తే ప్రభుత్వంపై 11 లక్షల కోట్లకు పైగా ఆర్థిక భారం పడుతుందని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయరంగాన్ని నాశనం చేస్తున్న కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించి రైతాంగాన్ని రక్షించుకోవాలని కోరుతూ 540 రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 14న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో భారీ బహిరంగ సభ జరుగుతున్నదని వివరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి సి2+50% ఫార్ములా ప్రకారం అన్ని పంటలకు మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని కోరారు. వ్యవసాయ నష్టాలతో అప్పులలో కూరుకుపోయిన రైతుల రుణాలను ఒక దఫా పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని రైతుల మెడలకు ఉరితాళ్ళుగా మారే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించవద్దని కోరారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సాలి రాజశేఖర్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వి. సాయిబాబా, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కోకన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు గంటా పాపారావు, గుండపనేని సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు మహారాణులు అని కీర్తించిన డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్

తెలంగాణవీణ / ఏలూరు రూరల్ :

మహిళలు మహారాణులని, సమాజ అభివృద్ధిలో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నారని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. డీపీఓ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. సందర్భంగా డీపీఓ దంపతులు శ్రీనివాస విశ్వనాథ్, శైలజ మహిళా ఉద్యోగులను శాలువ కప్పి, పుష్పగుచ్ఛి ఇచ్చి సత్కరించారు. మహిళా ఉద్యోగులకు అండగా ఉంటానని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. మహిళా ఉద్యోగులు అందర్నీ పురుష ఉద్యోగుల వరుసక్రమంలో సత్కరించిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో సి.డి.పి.ఓ రాజశేఖర్, సిబ్బంది కె. సునీత, మల్లికా, జి. విజయ, ఫాతిమా, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, తహెరా, సోములు, పులి సత్యనారాయణ, భాస్కర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రి సందర్భంగా మద్య నిషేధం

తెలంగాణవీణ / ఏలూరు రూరల్ :



పట్టిసీమలో లో జరిగే శివరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ సూచనల ప్రకారం మార్చి 7వ తేదీ రాత్రి 9:00 మొదలుకొని 9వ తేదీ రాత్రి 9 గంటల వరకు పోలవరం 2, గూటాలలోని1 మొత్తం 3 మద్యం షాపులను ఉత్సవాల సందర్భంగా మూసివేయడం జరుగుతుందని,మార్చి 9వ తేదీ రాత్రి 9 గంటల తరువాత మద్యం షాపులు తెరవబడతాయని పోలవరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ కె.వీరబాబు వెల్లడించారు.సందర్భంగా సిఐ కె వీరబాబు మాట్లాడుతూ పోలవరం గూటాల మద్యం షాపుల నుండి ఎవరైనా పరిమితికి మించి మద్యం సీసాలను కొనుగోలు చేసి తీసుకువెళ్లిన,శివరాత్రి తిరున్నాలలో మద్యం క్రయవిక్రయాలు జరిపిన,బయట బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలు నిర్వహించిన,గ్రామాలలో నాటు సారా అమ్మకాలు నిర్వహించిన,సారా రవాణా చేసిన అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడతాయని సిఐ తెలపడం జరిగింది.

# రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు కచ్చితంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలి

తెలంగాణవీణ / ఏలూరు రూరల్ :

రానున్న సాధారణ ఎన్నికల్లో స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్నవెంకటేష్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల ప్రక్రియ, ఎంసిసి, నామినేషన్ విధానం, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ, ఎంసి ఎంసి తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులైన నేతల రమేష్ బాబు(బివిస్పి), ఎన్ నారాయమరావు(ఆమ్ ఆద్మీ), శ్రీధర్(బిజేపి), పి. ఆదిశేషు (సిపిఎం), ఎస్ అచ్యుతబాబు (టిడిపి), డి. సూర్యం(వైఎస్ఆర్ సిపి), జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, కలెక్టరేట్ ఏవో కె. కాశీవిశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీచేసే



ఆయా వరాల అభ్యర్థులు తమ వద్దనున్న కుల ధృవీకరణ పత్రాలను సమర్పించవచ్చున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఏరూపంలో కూడా ఎక్కడా వాలంటీర్లను వినియోగించకూడదని ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమీషన్ మార్గదర్శకాలే ప్రామాణికంగా అమలు చేయాలన్నారు.నామినేషన్ సమయంలో ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలించాలేతప్పా సరైన కారణంలేకుండా తిరస్కరించకూడదన్నారు. నామినేషన్ వేసిన రోజునే ఆయా అభ్యర్థుల నామినేషన్లను ప్రాథమికంగా స్క్రూట్ని జరిపి ఏమైనా లోపాలు ఉంటే సరిచేయించాలన్నారు. ధరఖాస్తులో ప్రతికాలం పూరింపబడేలా చూడాలన్నారు. బయటి ప్రాంతాల నుంచి వచ్చి పోటీచేసే అభ్యర్థులు సర్టిఫైడ్ ఆబ్ స్ట్రాట్ తీసుకురావాలన్నారు. మాక్ పోల్ విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని మాక్ పోల్ పూర్తయిన వెంటనే రిజక్ట్ బటన్ క్లియర్ చేయాలన్నారు. ఒకే అభ్యర్థి రెండు నియోజకవర్గాలకు మించి పోటీ చేసేందుకు ఆస్కారం లేదన్నారు. నామినేషన్ ముందు ఎన్నికల ఖర్చులకోసం కొత్త బ్యాంక్ అక్కౌంట్ ప్రారంభించి ఆ అక్కౌంట్ ద్వారానే ఎన్నికల వ్యయం చేయాల్సివుంటుందన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటినుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందన్నారు. హోం ఓటింగ్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కేవలం మంచం నుండి కదలలేని స్థితిలో ఉన్నవారుతప్ప ఎక్కువగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడానికే ప్రాధాన్యతనిచ్చేలాగా చూడాలన్నారు. మాక్ పోల్ కు సంబంధించి పోలింగ్ రోజున ఉదయం 5.30 గంటలకే ఆయా పార్టీల పోలింగ్ ఏజెంట్లు హాజరయ్యేలా చూడాలన్నారు. తాజా నామినేషన్ పత్రాలనే వినియోగించాలన్నారు. క్రిమినల్ కేసులకు సంబంధించి అఫిడవిట్ లో పూర్తిసమాచారం సమర్పించాల్సి వుంటుందన్నారు. నామినేషన్ల పరిశీలన సమయంలో ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు హాజరవటం చాలా మంచిదని ఆమె సూచించారు. అభ్యర్థి నామినేషన్ ప్రతిపాదించేవారు సంబంధిత నియోజకవర్గానికి చెందిన ఓటుహక్కు కలిగియుండాలన్నారు. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా వున్న ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు తాత్కాలిక వలస వెళ్లనవారు తిరిగి తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు.జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి మాట్లాడుతూ జిల్లా 1743 పోలింగ్ స్టేషన్లు ఉండగా వాటిలో 21 చోట్ల లొకేషన్ మార్పు, 186 చోట్ల పేరు మార్పులకు ప్రతిపాధనలు వున్నాయని వాటిని సమావేశం ఆమోదానికి సమర్పించారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనింగ్ యం.చక్రపాణి ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నామినేషన్ల ప్రక్రియ, పోలింగ్, కౌంటింగ్ సమయాల్లో పాటించాల్సిన నియమనిబంధనలు, ఎంసి ఎంసి నిబంధనలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు.

# త్వరలో ఎన్నికల షెడ్యూల్ విడుదల.. ఏపీ సీఈవో కీలక భేటీ

తెలంగాణవీణ / ఏపీ బ్యూరో :



విజయవాడలో రాష్ట్రంలో గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులతో ఏపీ ఎన్నికల కమిషనర్ ముకేష్ కుమార్ మీనా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో అక్రమాలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పార్టీలన్నీ సహకరించాలని మీనా కోరారు. ఇదిలాఉంటే ఈ నెల 13న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేందుకు ఈసీ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో పార్టీలన్నీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తున్నాయి.




# అంతకంటే పెద్దది, గొప్పది ఏమీ ఉండదు కానీ.. ఆనందంలో ఆనంద్ దేవరకొండ

తెలంగాణవీణ / సినిమా :

విజయ్ దేవరకొండ తమ్ముడిగానే ఆనంద్ దేవరకొండ ఎంట్రీ ఇచ్చాడు. మొదటి సినిమా కదా? అని కమర్షియల్ ప్రాజెక్ట్ ఎంచుకోలేదు. ఏదో కొత్త ప్రయోగాన్నిచేశాడు. దొరసాని అంటూ తనని తాను పరీక్షించుకున్నాడు. ఆ చిత్రం ఆనంద్‌కు నటుడిగా మంచి పేరు తెచ్చి పెట్టింది. ఆ తరువాత ఓటీటీలో మిడిల్ క్లాస్ మెలోడీస్ అంటూ హిట్టు కొట్టాడు. ఆ చిత్రం థియేటర్లోకి వచ్చి ఉంటే ఆనంద్ రేంజ్ మారిపోయేది. కానీ ఓటీటీకే ఆ సినిమా పరిమితం అయింది. అలా ఆనంద్ ఏదో ఒకటి ఎప్పుడూ కొత్తగా ప్రయత్నిస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆనంద్ బేబి సినిమాకు ఓకే చెప్పాడు. అది ఎటో ఎటో తిరిగి చివరకు ఆనంద్ ఖాతాలో పడింది. ఆనంద్ తన పాత్రకు పూర్తి న్యాయం చేశాడు. ఆనంద్ ఈ సినిమాతో అదిరిపోయేలా హిట్టు కొట్టాడు. ఆనంద్ రేంజ్ హీరో వంద కోట్ల క్లబ్బు వరకు వెళ్లడం అంటే ఆశామాషీ విషయం కాదు. బేబితో ఆనంద్ ఫేట్ మారిపోయింది. ఆనంద్ కెరీర్‌ను బేబికి ముందు.. బేబికి తరువాత అని డివైడ్ చేయొచ్చు. అలా ఆనంద్ కెరీర్‌లో బేబి ఎప్పటికీ ప్రత్యేకంగా నిలిచి ఉంటుంది. అలాంటి బేబి సినిమాకు గానూ ఆనంద్‌కు ఉత్తమ నటుడిగా అవార్డు వస్తే.. ఇంకెంత సంతోషంగా ఉంటుంది. ఆనంద్ దేవరకొండ ప్రస్తుతం అవార్డు వచ్చిన ఆనందంలో ఉంటాడు. మామూలుగా అయితే హీరోలకు థియేటర్లో ఆడియెన్స్ ఇచ్చే రెస్పాన్స్, రియాక్షన్స్, విజిల్స్, గోలలే పెద్ద బహుమతులుగా ఉంటాయి. కానీ ఇలా అవార్డులు వస్తే కిక్కిచ్చినట్టుగా ఉంటుందని ఆనంద్ దేవరకొండ అంటున్నాడు. థియేటర్లో ఇచ్చిన రెస్పాన్స్ కంటే పెద్దది, గొప్పది ఇంకేం ఉండదు.. కానీ ఇలా నటులను గుర్తించి అవార్డ్ ఇస్తే మరింత సంతోషంగా ఉంటుందన్నట్టుగా ఆనంద్ దేవరకొండ తనకు వచ్చిన గామా అవార్డు గురించి చెప్పుకొచ్చాడు. తన మాస్ బాస్ ఎస్ కే ఎన్, తన దర్శకుడు సాయి రాజేష్‌కు థాంక్స్ చెబుతున్నాడు. నమ్మి అవకాశం ఇచ్చినందుకు దర్శక నిర్మాతలకు ఆనంద్ థాంక్స్ చెప్పాడు.



# హైదరాబాద్‌లో 2.5 ఎకరాలు కొన్న హీరో మహేష్ బాబు..

తెలంగాణవీణ / సినిమా :

సూపర్‌స్టార్ మహేష్ బాబు హైదరాబాద్ శివార్లలో 2.5 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. మహేష్ సతీమణి నమ్రతా శిరోద్కర్ పేరిట ఈ భూమి రిజిస్ట్రేషన్ అయ్యింది. శంకర్‌పల్లి సమీపంలోని గోపులారం పరిధిలో ఈ భూమిని కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ నిమిత్తం బుధవారం (మార్చి 6) శంకర్‌పల్లి ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చిన నమ్రతా శిరోద్కర్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు అక్కడున్న వారు ఆసక్తి కనబరిచారు. నమ్రతా కూడా ఓపికగా వారందరికీ సెల్ఫీలు ఇచ్చారు. తహశీల్దార్ కార్యాలయంలోని కొంత మంది సిబ్బంది కూడా నమ్రతా శిరోద్కర్‌తో కలిసి సెల్ఫీలు, ఫోటోలు తీసుకున్నారు. రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు మహేష్ బాబు సతీమణి వచ్చిన విషయం తెలిసి కొంత మంది స్థానికులు కూడా ఆమెను చూసేందుకు అక్కడికి వచ్చారు.కుటుంబ వ్యవహారాలను, వ్యాపార వ్యవహారాలను పూర్తిగా నమ్రతా శిరోద్కరే చూసుకుంటారు. ఈ విషయంలో మహేష్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని ఆమె గతంలో తెలిపారు. మహేష్ బాబుకు సంబంధించిన విషయాలు, పిల్లల పెంపకంపైనా నమ్రత ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు.హైదరాబాద్‌లో పలు మల్టీప్లెక్స్‌లను, రెస్టారెంట్లను మహేష్ బాబు నిర్వహిస్తున్నారు. వీటికి సంబంధించిన వ్యాపార విషయాలన్నింటినీ నమ్రత పర్యవేక్షిస్తారు. మహేష్ బాబు తన తదుపరి సినిమా దర్శకధీరుడు రాజమౌళితో చేస్తున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అడ్వెంచర్ కథాంశంతో తెరకెక్కనున్నట్లు భావిస్తున్న ఈ సినిమాలో మహేష్ 8 డిఫ్రెంట్ లుక్స్‌తో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఎస్.ఎస్. రాజమౌళి, మహేష్ బాబు త్వరలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ సినిమా వివరాలను వెల్లడించే అవకాశం ఉంది.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా మూసా ఆలీ ఖాన్

తెలంగాణవీణ / సినిమా :

వంద ప్రపంచ రికార్డు లను పొందిన సంస్థ నిర్వాహకులు డాక్టర్ రంజిత్ నిర్వహిస్తున్న ఆటా పాటా కవితలు డాన్స్ కోలాటం వివిధ రకాల కళా ప్రదర్శనలు చేయు మహిళలను గౌరవిస్తున్న కార్యక్రమం .అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 111మంది మహిళామూర్తులకు సన్మాన మహోత్సవం.సినిమా సీరియల్స్, లఘు చిత్రాలు, వెబ్ సిరీస్,ఓటీటీ, విద్యా, వైద్య, సేవా, కళా,నాట్య,సంగీత, సాహిత్య వివిధ రంగాల మహిళా ప్రముఖులకు మహిళా భూషణ్, మహిళా విభూషణ్ అవార్డ్స్ ప్రదానోత్సవం.సన్మాన మహోత్సవం అంగరంగ వైభవంగా తెలంగాణ సారస్వత పరిషత్ లో 10మార్చ్2024న.ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సినీ నటి నటులు, రాజకీయ నాయకులు అతిథులుగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఆహ్వానించిన నిర్వాహకులకు మూసా ఆలీ ఖాన్ మిర్యాలగూడ ధన్యవాదాలు తెలియజేశారు. మూసా ఆలీ ఖాన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొంటూ తెలంగాణ లో ఉన్న పేద కళాకారులకు తనవంతు సహకారం అందిస్తానని మూసా ఆలీ ఖాన్ తెలియజేశారు.




## సుహాస్ రేంజ్ మామూలుగా లేదే




తెలంగాణవీణ / సినిమా :

హీరోగా సుహాస్ నిలదొక్కుకున్నాడు. కలర్ ఫోటోతో ఓటీటీలో సంచలనం సృష్టించాడు. మరి థియేటర్లకు జనాలను రప్పించగలడా? లేదా? అనే అనుమానం అందరిలోనూ ఉండేది. రైటర్ పద్మభూషణం కమర్షియల్ సక్సెస్ మీద చాలా మందికి అనుమానాలున్నాయి. అయితే అంబాజీపేట మ్యారేజీబ్యాండు మాత్రం అందరి అనుమానాల్ని పటా పంచెలు చేసింది. ఈ చిత్రం సుహాస్‌కు మంచి విజయాన్ని అందించింది. ఇలా వరుసగా హిట్లు కొడుతున్న సుహాస్ ఇప్పుడు రెమ్యూనరేషన్ పెంచేశాడట. ఈ విషయాన్ని అందరి ముందే చెప్పేశాడు.ప్రసన్న వదనం టీజర్ బాగానే ఉంది. ఇదొక కొత్త రోగంలా ఉందే అని ఆడియెన్స్ అనుకుంటారు. కళ్లు,ముక్కు ఇలా అన్నీ గుర్తుంటాయట. కానీ మొహం మాత్రం గుర్తుండదట. ఇలాంటి వ్యాధి ఉన్న హీరోకు ఎలాంటి సమస్యలు వచ్చాయనేది సినిమా కథలా ఉంది. ఇక ఈ టీజర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. టీజర్ లాంచ్ ఈవెంట్‌లో భాగంగా హీరో సుహాస్ మీడియాతో ముచ్చటించాడు. సుహాస్ ఈ క్రమంలో తన రెమ్యూనరేషన్ గురించి చెప్పాడుజూ. ఆర్టిస్ట్‌గా వంద రూపాయలతో తన ప్రయాణం మొదలైంది.. ఇప్పుడు పెంచాలి.. ఏ నేను మాత్రం బతకొద్దా? అంటూ రెమ్యూనరేషన్ పెంచడం మీద స్పందించాడు. మూడు వందల నుంచి మూడు కోట్ల వరకు పెరిగిందని అంటే.. మూడు వందలు కాదు.. వంద నుంచి మూడు కోట్లు అని నవ్వేశాడు. మీరు అన్నారు కదా? అని మూడ కోట్లు అన్నాను.. కానీ అది నిజం కాదు అని మళ్లీ క్లారిటీ ఇచ్చాడు.ఇక ఇదే ప్రమోషన్స్‌లో సుహాస్ మాట్లాడుతూ.. తన మొదటి లిప్ లాక్ సీన్ గురించి చెప్పుకొచ్చాడు. ఇంత వరకు సినిమాల్లో తాను చేయనిది ఇప్పుడు చేశానని, లిప్ లాక్ పెట్టేశానని, ఇది చెప్పడానికి కాస్త సిగ్గుగా ఉందని నవ్వేశాడు సుహాస్. మరి సుహాస్ ఈ ప్రసన్న వదనంతో మళ్లీ హిట్టు కొడతాడా? లేదా? అన్నది చూడాలి.

# మాధవీలతపై కరాటే కళ్యాణి తీవ్ర వ్యాఖ్యలు..

తెలంగాణవీణ / సినిమా :

మాధవీలతకి బీజేపీ ఎంపీ టికెట్ ఇచ్చిందట అని అంటే.. కొంపతీసి ఆ సినిమా హీరోయిన్ మాధవీలతకా అని అనుకున్నారంతా. కానీ ఈ మాధవీలత వేరు. బీజేపీ పార్టీ తీర్థం పుచ్చుకోకుండానే బీజేపీ పార్టీ తరుపున హైదరాబాద్ ఎంపీ టికెట్‌ని అందుకుని సంచలనంగా మారిన ప్రముఖ హిందుత్వవాది కొంపెల్ల మాధవీలతపై సంచలన కామెంట్స్ చేసింది బీజేపీ నాయకురాలు, సినీ నటి కరాటే కళ్యాణి.దాదాపు నాలుగు దశాబ్దాలుగా హైదరాబాద్ ఎంపీగా గెలుస్తున్న అసదుద్దీన్ ఒవైసీపై పోటీగా మాధవీలతకు ఎంపీ టికెట్ ఇచ్చింది బీజేపీ అధిష్టానం. అయితే ఆమెకు టికెట్ కన్ఫామ్ అయిన తరువాత బీజేపీ కండువా కప్పుకోవడం విశేషం కాగా.. అప్పటికే బీజేపీ కండువా కప్పుకుని ధర్మరక్షణ, హిందుత్వం అంటూ మతమరమైన కలహాలు గొడవలతో హాట్ టాపిక్‌గా నిలుస్తున్న కరాటే కళ్యాణి.. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతపై షాకింగ్ కామెంట్స్ చేసింది. పనిలో పనిగా బీజేపీ పార్టీపైన విమర్శలు చేసింది కరాటే కళ్యాణి. హిందుత్వం పేరుతో అనేక మతపరమైన కలహాలు సృష్టిస్తున్న కరాటే కళ్యాణి.. టికెట్ ఆశించి భంగపడిందో ఏమో కానీ.. తన ఫేస్ బుక్‌లో సొంత పార్టీపైనే విమర్శలు గుప్పించింది. 'ఈరోజుల్లో.. హిందుత్వవాది అని షో చెయ్యాలి సోషల్ మీడియాలో. అప్పుడే సీటు వస్తుంది. నిజంగా పని చేస్తే అసలు ఎవరు నువ్వు అంటారు కలికాలం'? అని పోస్ట్ పెట్టింది.దీన్ని బట్టి చూస్తే.. కరాటే కళ్యాణి టికెట్ ఆశించడమే కాదు.. బీజేపీ అగ్రనాయకులు 'ఎవరు నువ్వు' అడిగారనే విషయాన్ని చెప్పకనే చెప్పేసింది. అయితే కళ్యాణి పెట్టిన పోస్ట్‌పై నెటిజన్లు స్పందిస్తూ.. 'ఆమె (మాధవీలత) దగ్గర డబ్బు ఉంది కాబట్టి ఇచ్చారు' అని అంటే.. 'డబ్బు లేని వాళ్లు నాయకులు కాలేరా? ఇప్పుడు ఉన్నవాళ్లు పుట్టుకతో డబ్బు ఉందా' అంటూ లాజిక్‌లు లాగుతుంది కళ్యాణి. సర్లేకానీ.. 'మీకు ఇవ్వలేదనా? ఈ గొడవ'? అని మరో నెటిజన్ అంటే.. 'నేను అడగలేదు' అని మాట దాటేసింది కళ్యాణి. పైన పోస్ట్‌లో.. 'ఎవరు నువ్వు' అని అన్నారని చెప్పిన కళ్యాణి.. కామెంట్‌లో మాత్రం.. నేను సీటు అడగలేదని అనేసింది.మాధవీలత పక్కా స్కెచ్‌లో ప్లాన్ చేసింది.. యూట్యూబ్‌లో ఇంటర్వ్యూలతో సీటు సంపాదించింది అని మరో నెటిజన్ అంటే.. 'అవును.. ఎస్' అని అనేసింది కళ్యాణి. అలా కాదులే మేడమ్.. అంత తేలిగ్గా కొట్టిపారేయకండి బీజేపీ టికెట్ ఇచ్చిందంటే ఏదో ప్రత్యేకత ఉంటుంది. బీజేపీ గ్రౌండ్ లెవల్ నుంచి పరిశీలన చేస్తుంది' అని ఓ పెద్దావిడ అంటే.. 'అది ఒకప్పుడు ఇప్పుడు అలా లేదు పార్టీ' అంటూ సొంత పార్టీపైనే ఆరోపణలు చేసింది కరాటే కళ్యాణి.



## ఓటీటీ సెంటర్ కి వచ్చేస్తున్న రజనీ 'లాల్ సలామ్'

తెలంగాణవీణ / సినిమా :

రజనీకాంత్ కీలకమైన పాత్రగా, ఆయన కూతురు ఐశ్వర్య రూపొందించిన 'లాల్ సలామ్' .. ఫిబ్రవరి 9వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. లైకా బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమాలో, ప్రధానమైన పాత్రలను విష్ణు విశాల్ – విక్రాంత్ పోషించారు. ఏఆర్ రెహ్మాన్ సంగీతాన్ని సమకూర్చాడు. అయితే ఆశించిన స్థాయిలో ఈ సినిమా ఆకట్టుకోలేకపోయింది.అలాంటి ఈ సినిమా ఓటీటీ ఫ్లాట్ ఫామ్ పైకి అడుగుపెడుతోంది. ఈ సినిమా ఓటీటీ హక్కులను నెట్ ఫ్లిక్స్ వారు దక్కించుకున్నారు. ఈ సినిమాను రేపటి నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. క్రికెట్ నేపథ్యం .. స్నేహానికి సంబంధించిన ఎమోషన్స్ .. గ్రామీణ నేపథ్యం .. మాఫియా టచ్ .. ఇలా అనేక వైపుల నుంచి ఈ కథ నడుస్తుంది.'జైలర్' తరువాత రజనీ నుంచి వచ్చిన సినిమా కావడంతో, ఈ సినిమా కూడా వసూళ్ల జోరు చూపించవచ్చని చాలామంది భావించారు. అయితే ఈ సినిమాలో కథానాయకుడు రజనీ కాదనేసరికి ఆడియన్స్ ఆలోచనలో పడ్డారు. కథానాయకులు అని చెప్పినవారు ఇక్కడ పెద్దగా తెలియదు. ఆడియన్స్ ను థియేటర్స్ కి రప్పించకపోవడంలో ఈ కారణం ప్రధానమైనదిగా నిలిచింది.

